జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం | 16 | జూన్ | 2025 | పేజీలు: 08

## గ్రామ దేవతల కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలి
మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి
2



# అంగరంగ వైభవంగా నూకాంబిక అమ్మవారి జాతర





### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ
### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణంలో అమ్మవారికి సారే, ఘట్టాలు ఊరేగింపు ఎర్ర పోచమ్మ గుడి నుండి చిత్తారమ్మ ఆలయం వరకు శ్రీ గౌరి గవర సేవా సంఘం కూకట్ పల్లి అధ్యక్షులు దాడి శ్రీనివాస రావు, సెక్రటరీ ఎస్ వెంకటేశ్వరరావు, కే కృష్ణ ప్రసాద్, రాజేష్, సత్య, అప్పలరాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె ..మిగతా 2లో

## ఘనంగా కోమకి బ్యాటరీ షోరూం ప్రారంభోత్సవం
ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** నాగోల్ చౌరస్తా వద్ద నెక్స షోరూం నూతనంగా నెలకొల్పిన బ్యాటరీ బైక్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ఇట్టి షోరూం నిర్వాహకులు ఆనంతుల రాజిరెడ్డి,భారత్ రెడ్డి అభినందించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజలు బ్యాటరీ వాహనాలు ఎక్కువగా వాడడం జరుగుతుంది అని తెలిపారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణం చేయొచ్చు అని తెలిపారు.అలాగే డబ్బులు కూడా ఆదా కావడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక కొత్తపేట కార్పొరేటర్ పవన్,సీనియర్ నాయకులు ..మిగతా 2లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ
# మరింత అభివృద్ధి



### తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా నార్సింగి మున్సిపాలిటీలో 5కే రన్
### 5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీదేవి
### 5కే రన్‌లో పాల్గొన్న యువతీ, యువకులకు సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీదేవి



**రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ మరింత అభివృద్ధి ..మిగతా 2లో

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



### మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
### సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవం
### అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం: ఎమ్మెల్యే టిఆర్ఆర్

**దోమ జూన్ 15 ( ప్రజా జ్యోతి ):** దోమ మండలం దాదాపూర్ గ్రామంలోని రైతు వేదికలో దోమ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 249 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ లను స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులు ..మిగతా 2లో



## గ్రామ దేవతల కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలి

**మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి**



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 15:** గ్రామ దేవతల కృపతో ప్రజలు అందరు ఆనందంగా ఉండాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు శంకరంపేట్ ఆర్ మండల పరిధిలోని అంబాజీపేట, వెంకట్రావుపల్లి,రుద్రారం,గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన అమ్మవార్ల బోనాల ఉత్సవాల్లో మెదక్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళల తో కలిసి బోనం ఎత్తుకొని అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ దేవతల కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారో గ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సన్మానించారు. శంకరంపేట్ ఆర్ తాజా మాజీ జడ్పిటిసి పట్లోరి. మాధవి రాజు,మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు లక్ష్మ రెడ్డి, సర్పంచ్ లు , శ్రీనివాస్ రెడ్డి, సాన. సాయిలు, పోచయ్య, లక్ష్మణ్, నాయకులు సుధాకర్ రావు, హేమ. చంద్రం, గొండ. స్వామి, బాగా రెడ్డి, సంజీవ రెడ్డి, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, హేమ.శ్రీనివాస్, ప్రసాద్, రాజ్ కుమార్, నరేష్,నాగరాజు, నవీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్

**మొదటి పేజీ తరువాయి...**



డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అందజేశారు.ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను తీసుకున్న లబ్ధిదారులు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి,ఎమ్మెల్యే టిఆర్ఆర్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని,తమ సర్కారు ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించామని,మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెడుతుందని చెప్పారు.అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత తనదని అన్నారు.అదేవిధంగా సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని,ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అవుతుందని ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు.వర్షాకాలం నేపథ్యంలో మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని,పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తోంది తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు.అర్హులైన ప్రతి రేషన్ కార్డ్ దారుడు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నాణ్యతతో కూడిన సన్నబియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు.అదేవిధంగా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువతకు,మహిళకు స్వయం ఉపాధి కల్పించబోతుందని అన్నారు.స్థానిక ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రాబోతుందని అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు శ్రేణులు సిద్ధం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి,రాములు నాయక్,శాంతు కుమార్,యాదయ్య గౌడ్,ప్రభాకర్ రెడ్డి,పిఏసియస్ చైర్మన్ యాదవ రెడ్డి,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనసూయ,రమేష్,మరియు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ

# మరింత అభివృద్ధి



**మొదటి పేజీ తరువాయి...**

చెందిందని రామచంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీలో నిర్వహించిన 5కె రన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీదేవి. అనంతరం 5కే రన్ లో పాల్గొన్న యువతీ, యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఇతర దేశాల నుంచి అనేక పెట్టుబడి సంస్థలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కొరకు ఎన్ని నిధులైన కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇంకా నియోజకవర్గం పరిధిలో మిగిలి ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను అంచలంచలుగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గ అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, మేనేజర్ నాగేంద్రబాబు, డీఈఈ నరేష్, ఏఈ శ్రీనివాస్, హెచ్ఈఓ శ్రీధర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నాయకులు నరసింహ, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా నూకాంబిక అమ్మవారి జాతర

**మొదటి పేజీ తరువాయి...**



ఘటాల ఊరేగింపు మహోత్సవానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సిఐ నరసింహ లతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ గౌరి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె, ఘటాల ఊరేగింపు మహోత్సవం ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, శ్రీ శ్రీ శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు ఊరేగింపు గా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకునేందుకు వీలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అని, ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, బోనాలు వైభవంగా నిర్వహించుకునేల అన్ని ఏర్పాట్లు, మౌళిక వసతులు ప్రభుత్వం కలిపిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు రామకృష్ణ గౌడ్, ప్రభాకర్, శివరాజ్ గౌడ్, సంతోష్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోమకి బ్యాటరీ షోరూం ప్రారంభోత్సవం



**మొదటి పేజీ తరువాయి...**

ఉప్పల శ్రీనివాస్ గుప్తా,మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్,ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,పలు విభాగాల కమిటీ సభ్యులు,మాజీ ధర్మకర్తలు,మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు నిర్వహించాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** ఆపరేషన్ కగారు వెంటనే నిలిపివేయాలి మావోయిస్టులతో శాంతి చర్చలు నిర్వహించాలి కాల్పుల విరమణ చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన గోడపత్రికలను ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, భారతరాజు, నరసింహ, శంషాబాద్ మండల కార్యదర్శి నర్ర గిరి, జిల్లా సమితి సభ్యుడు చంద్ర యాదవ్ ఇతర నాయకులతో కలిసి గోడపత్రికలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండకరణ్యం అడవిలో నల్లగుట్టలో ఆపరేషన్ కగార్ కొనసాగుతున్నదని 2000 మంది మావోయిస్టులను ఎన్కౌంటర్ చేయడం లక్ష్యంగా కేంద్ర బలగాలు చుట్టుముంటాయని తక్షణమే మావోయిస్టులతో శాంతి చర్చలు నిర్వహించి వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ అంశం పైన జూన్ 17న మంగళవారం నాడు ఇందిరా పార్కులో మహాధర్నా కార్యక్రమం శాంతి చర్చల కమిటీ

ఆధ్వర్యంలో జరుగుతున్నదని రంగారెడ్డి జిల్లా నుండి వందలాదిమంది కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, ఇన్సాబ్, సంఘం జిల్లా అధ్యక్షుడు మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# వీడియో జర్నలిస్ట్ శ్రీనివాస్ అకాల మృతి

**సంతాపం తెలిపిన ఖేడ్ జర్నలిస్ట్ సంఘాలు**



**కల్హేర్.15. జూన్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని సంయుక్త మండలమైన కల్హే ర్. కడపల్ గ్రామ నివాసి వీడియో జర్నలిస్ట్ శ్రీనివాస్ మృతి తిరనిలోటని, ఆయన మృతికి సంతాపంగా ఆదివారం స్థానికి అతిథిగృహంలో నారాయణఖేడ్ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో మౌనం పాటించి ఆయన చిత్రపటానికి నివాళులు ఆరోపించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు మాట్లాడుతూ..సంగారెడ్డి జిల్లాలో మహా న్యూస్ ఛానల్ లో వీడియో జర్నలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న నారాయణఖేడ్ నియోజకవర్గం కడపల్ గ్రామానికి చెందిన ఎం. శ్రీనివాస్ ఆర్దిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు. ఆయన మృతి తీరనిలోటన్నారు. ఆర్థిక ఇబ్బందులుతో మృతి చెందడంతో జర్నలిస్టులను కలచివేసిందన్నారు. మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి ప్రభ్యత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యుజె, ఐజేయు, టీడబ్ల్యుజెఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అసిఫ్, సీనియర్

జర్నలిస్ట్ యూనియన్ నాయకులు అలీం , జీవన్, అమృత్, వెంకటేశం,వెంకట్ రాములు, గోవర్ధన్ రెడ్డి, కైసర్, నిసర్, మధు, భూమయ్య, రాములు, సయ్యద్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# మహిళా దక్షత సమితి విద్యాసంస్థల్లో బిబిఎ కోర్సు

**ప్రారంభించిన తెలంగాణ ప్రథమ మహిళ సుధాదేవ్ జీ వర్మ**



**హైదరాబాద్, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** కెరీర్ ఆధారిత విద్యతో యువతులను సాధికార పరచడంలో గణనీయమైన ముందడుగులో, సుమన్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, విడి.బజాజ్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, మహిళా దక్షత సమితి, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లతో కూడిన మహిళా దక్షత సమితి విద్యా సంస్థలు నగరంలోని గంగారంలో తమ బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(బిబిఎ) కోర్సును ప్రారంభించాయి. గౌరవ అతిథులుగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ(టిఎస్ డబ్ల్యుఆర్ఈఐఎస్) కార్యదర్శి డాక్టర్ విఎస్.అళగు వర్షిణి ఐఎఎస్, ఇన్ఫోసిస్ వైస్ ప్రెసిడెంట్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ హెడ్ మనీషా సబూ, టెక్ మహీంద్రా చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ పల్లవి కటియార్ హాజరయ్యారు. మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ మహిళా దక్షత సమితి బ్యానర్ కింద ఉన్న జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, నర్సింగ్ కళాశాల, వృత్తి శిక్షణా కేంద్రం వంటి వివిధ కళాశాలల గురించి వివరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 15 (ప్రజా జ్యోతి)** సీఎం రిలీఫ్ ఫండ్ ఎందరో నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం తొర్రూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ తో కలసి వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు..

# భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శివకుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్15 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం జిల్లా ఇన్చార్జి కొత్త కుర్మ శివకుమార్ ఆదివారం బేగంపేటలోని ప్రజా భవన్ లో మల్లు బట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి సంతోషకరమైన పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకుంటూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# బేగంపేట్‌లో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్**



**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రమేష్, విజయ గణపతి దేవాలయ కమిటీ చైర్మన్ రాకేష్, రమాదేవి, నరేష్, భరత్ వంశీ, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, పెద్ద ఎత్తున భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రమేష్, సీఎం కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ ని సీఎం అభినందించారు .పార్టీలో మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఇరువురి నేతలు చర్చించారు.

## గురుకులాల్లో తాత్కాలిక పోస్టుల భర్తీకి ఆహ్వానం

### జోన్ - 6 జోనల్ అధికారి నిర్మల

### ఈ నెల 19న సరూర్నగర్ లో రిజిస్ట్రేషన్, డెమోలు

**యాచారం, జూన్ 15 (ప్రజాజ్యోతి):** సాంఘిక సంక్షేమ గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల ద్వారా రిజిస్ట్రేషన్, డెమోలు ఆహ్వానిస్తున్నట్లు జోన్ - 6 జోనల్ అధికారి నిర్మల తెలిపారు. హైద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలోని పాఠశాలలు / కళాశాలలో ఖాళీ పోస్టులకు తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు చైతన్యపురి మెట్రో పిల్లర్ నంబర్ 1570 సరూర్నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల యందు హాజరుకావాలని సూచించారు. సంబంధిత సబ్జెక్టుల్లో రిజిస్ట్రేషన్, డెమోలు ఉంటాయని చెప్పారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులంతా సంబంధిత సర్టిఫికెట్లతో ఈ నెల 19న రిజిస్ట్రేషన్ తో పాటు డెమోకు హాజరు కావాలని సూచించారు. ఎంపికైన వారంతా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయాల్సి ఉంటుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే యం నారాయణరావు మహారాజ్



**బషీరాబాద్ జూన్ 15 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో జానీ మియా (మేస్త్రి) కూతురు విహా వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన తాండూర్ మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణ రావు మహారాజ్ దంపతులు, ఎస్ వెంకటేష్ మహారాజ్ పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో పావన్ ఠాకూర్, సాయిల్ గౌడ్, సిద్దు, నరేష్ చౌహన్, రాము నాయక్, విష్ణు, మహబూబ్ టైలర్, సెమీబాయ్, తదితరులు పాల్గొన్నారు.

# సుమన్ టీవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిగ్గెస్ట్ డాక్టర్స్ అవార్డ్స్ 2025

### ఎంపికైన రాందేవ్ రావ్ హాస్పిటల్ డా. కర్ణాకర్, డా. ఛాయాదేవి




**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** ఆరోగ్య పరిరక్షణలో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన డాక్టర్లను వారి సేవలను గుర్తించి అవార్డ్స్ ప్రకటించారు. ఇందులో భాగంగా రాందేవరావ్ ఆసుపత్రి నుండి ఐదు విభాగాలలో డాక్టర్లను వారి సేవలను గుర్తించారు.రాందేవ్ రావ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కరుణాకర్ కరంచెట్టి 52 సంవత్సరాల వైద్య రంగంలో, దేశ రక్షణలోనూ పనిచేశారు. అందువలన ఈ అవార్డుకు ఎంపిక చేయడం హర్షనీయం. రాందేవ్ రావ్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర డాక్టర్ కరుణాకర్ పోషించారు. కరుణాకర్ కి హాస్పిటల్ యాజమాన్యం శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేశారు. రాందేవ్ రావు హాస్పటల్ లో మరో మహెూన్నతమైన వ్యక్తి ప్రొఫెసర్ డాక్టర్ కే ఛాయాదేవి (గైనకాలలిస్ట్) హెచ్ ఓ డి నీ ఈ అవార్డుకు ఎంపిక చేయడం నిజంగా అత్యంత సంతోషాన్ని కలిగిస్తుంది. మొత్తం తన సర్వీసులో ఒక లక్ష యాభై వేలకు పైగా గైనిక్ ప్రసూతి ఆపరేషన్ చేసి, ఇప్పుడు మోనోపాసాలతో వచ్చే సమస్యల మీద ప్రతి శుక్రవారం ఉచిత మోనోపాస్ క్లినిక్ ను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా సర్వైకల్ క్యాన్సర్ అని మహమ్మారి మీద యుద్ధం ప్రకటించి, ఫ్రీ వ్యాక్సినేషన్, హెచ్ పి వి కోర్ టెస్టింగ్, రొమ్ము క్యాన్సర్ మీద అవగాహన, ట్రీట్మెంట్ చేస్తున్నారు. అటూ కుటుంబ పాలనను వృత్తిని సమానంగా చేస్తున్నారు. ఈ అవార్డు డాక్టర్ ఛాయాదేవి కి రావడం అత్యంత గర్వకారణం.

అన్ని అమ్ములు అయినా డాక్టర్ రవికుమార్ సుంకర (జనరల్ లాప్రోస్కోప్ సర్జన్), డాక్టర్ రాజేష్ సుంకర, (ఆర్థో అండ్ జెయింట్ రిప్లేస్మెంట్ సర్జన్) లకు సుమన్ టీవీ అవార్డు వచ్చినందుకు యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ సూర్య కళ (జనరల్ ఫిజీషియన్ మరియు డయాబెటిక్) కు ఈ అవార్డు ఇచ్చినందుకు సుమన్ టివి కి రాందేవ్ రావ్ ఆసుపత్రి యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. అవార్డులు అందుకున్న అందరు డాక్టర్లకు విక్రమ్ రాందేవ్, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపినట్టు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు తెలిపారు.

## ఆదరణ ఫౌండేషన్ రాందేవ్ ఆసుపత్రి సంయుక్తంగా వైద్య శిబిరం

### విశేష ఆదరణతో హర్షం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు



**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం ఆదరణ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ సునీత, డాటర్ శృతి, డాక్టర్ మణి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుమిత్ర, కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## భారత జాతీయ మహిళా సమైక్య మూడవ మహా సభ




**శేరిలింగంపల్లి, జూన్ 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి లో భారత జాతీయ మహిళా సమాఖ్య మూడవ మహాసభ టీ వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎం డి ఫై మీద గారు హాజరై మాట్లాడుతూ భారత జాతీయ మహిళా సమాఖ్య నాటికి 71 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర మన సమైక్యకు,ఉందని నాటినుండి నేటి వరకు మహిళా సమస్యలపై అనేక సుదీర్ఘ,పోరాటాలు నిర్వహించిన సంఘం ప్రతిరోజు ఏదో సందర్భంగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉన్నాయి హింస హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయి కానీ పాలకవర్గాలు వైఫల్యం చెందుతున్నాయని చెప్పడం జరిగింది అట్లాగే ఈ మహాసభలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ మాట్లాడుతూ... సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ప్రతి పనిలో ముందుంటున్నారు వారిని గౌరవించాలని మహిళా సంఘం బలోపేతానికి మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని అట్లాగే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని మనకొచ్చే హక్కులను సొంతంగా పోరాడి తెచ్చుకోవాలని మహిళలకు ధైర్యాన్ని చెప్పారు అట్లాగే నాయకులు చందు యాదవ్ ప్రజానాట్యమండలి నాయకులు సుధాకర్ లు మాట్లాడుతూ శేరిలింగంపల్లి లో మహిళా సంఘం జిల్లాలోని గుర్తింపు వచ్చేలాగా వారికి మా సహకారం ఉంటుందని చెప్పడం జరిగింది భారతీయ మహిళా సమాఖ్య నూతన కమిటీ 7 వీరితో ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షురాలు టి వరలక్ష్మి ప్రధాన కార్యదర్శి డి లక్ష్మి ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ చంద్రకళ సహాయ కార్యదర్శి బాలమ్మ శేషమ్మ తిరుపతమ్మ లతోపాటు 15 మంది కౌన్సిల్ ఎన్నుకోవడం జరిగింది.

# సమస్యలు పరిష్కరించేదాకా పోరాటాలు కొనసాగాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరాం నాయక్**

**సమస్యలను అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కరించాలి**

**ముగిసిన సిపిఎం మండల స్థాయి శిక్షణ తరగతులు**

**శిక్షణా తరగతుల ప్రిన్సిపల్ గా పెండ్యాల బ్రహ్మయ్య**




**యాచారం, జూన్ 15 (ప్రజాజ్యోతి):** నిత్యం ప్రజల వెంటే ఉంటూ ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరామ్ నాయక్ అన్నారు. తమ్మలోనిగూడా గేటు వద్ద ఆదివారం రెండవ రోజు నిర్వహించిన సిపిఎం మండల స్థాయి శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. రెండవ రోజు శిక్షణ తరగతుల ప్రిన్సిపల్ గా పెండ్యాల బ్రహ్మయ్య వ్యవహరించారు. పాల్గొన్న శ్రీరాం నాయక్ మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలంతా ప్రజా సమస్యల పట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు, ప్రభుత్వం మాత్రం ప్రజా సమస్యల్ని గాలికి వదిలేసి చోద్యం చూస్తున్నారని విమర్శించారు. దాదాపు ఏడాదిన్నర కాలంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో సమస్యలు ఎక్కడికక్కడే పేరుకుపోయాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎన్నికల నిర్వహించి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి సమస్యల్ని అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కరించేదాకా పోరాటాల నిర్వహించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు అంతా కంకణ బద్ధులై భాగస్వాములు కావాలన్నారు. మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి బ్రహ్మయ్య, ఏ జంగయ్య, చందు నాయక్ మండల కమిటీ సభ్యులు దంతుక పెద్దయ్య, ఎం జె వినోద్ కుమార్, కావలి జగన్, లాజర్, విప్లవ్ కుమార్ పాల్గొన్నారు.

## రైతు భరోసాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప**



**యాచారం, జూన్ 15 (ప్రజాజ్యోతి):** రైతు భరోసా పథకాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప అన్నారు. ఈ నెల 5 నుండి ఆన్లైన్ ద్వారా రైతు భరోసా కోసం రైతుల వివరాలు నమోదు చేస్తున్నారని తెలిపారు. రైతులందరు వానాకాలం పంట పెట్టుబడి ద్వారా అందించే రైతు భరోసాకు అర్హులని అన్నారు. గతంలో రైతు భరోసా కు ధరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు, పట్టా పాసు పుస్తకం, నామిని ఆధార్ జిరాక్స్ ప్రతులను ఏఈఓకు సమర్పించాలన్నారు. ఈ నెల 20 వరకు అవకాశం ఉందని రైతులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైభవంగా నల్లపోచమ్మ తల్లి బండ్ల ఊరేగింపు





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 15 :** మెదక్ పట్టణంలో ఆదివారం నల్లపోచమ్మ బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి యేడు మృగశిర కార్తెలో అమ్మవారికి బండ్ల ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని శ్రీమాతా నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి పంటలు, వర్షాలు సమృద్ధిగా కురవాలని, జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాల తో జీవించాలని నల్ల పోచమ్మ తల్లిని కోరారు. ఈ కార్యక్ర మంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, ఆలయ ధర్మకర్తలు లింగారెడ్డి, మల్లారెడ్డి, రామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, , జయరాజ్, ఆర్కే. శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి, కృష్ణ గౌడ్, మోహన్, శ్రీను నాయక్, అరుణ్, కిరణ్, భువన్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మెయింటెనెన్స్ లేక నిరుపయోగంగా మారిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్

**బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్**



**శేరిలింగంపల్లి, జూన్ 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ పలు రహదారిలో పాదచారుల భద్రతకు నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి యొక్క లోపాల సమస్యలను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ... సిటీలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిరుపయోగంగా మారుతున్నాయి అన్ని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు లేకపోవటం, కొన్నింటిలో ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా.. అవి పనిచేయకపోవడం సిగ్గుచేటు అన్ని అన్నారు. కొన్నిచోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు బస్టాండ్లకి దూరంగా ఉండటం, కొన్నింటిని తాగుబోతులు, భిక్షాటనలకు అడ్డాగా మార్చుకోవడంతో వాటి మీదుగా వెళ్లేందుకు జనాలు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని చోట్ల మెట్లు సరిగ్గా లేక కిందపడతామేమోనని భయంతో వెళ్లేందుకు జనం జంకుతున్నారు అన్ని అన్నారు. ప్రస్తుతం సిటీలో 20కి మించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఉన్నప్పటికీ. ఈ ఉన్న కొన్నింటిని కూడా సరిగా మెయింటెయిన్ చైయకపోవడం చాలా బాధాకరం అన్ని అన్నారు. ఇది జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యమా లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్మమా అన్ని అన్నారు. కొన్ని చోట్ల ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా అవి పని చైయకపోవడంతో మెట్లు ఎక్కి దిగేందుకు జనం ఇబ్బందులు పడుతున్నారు అన్ని అన్నారు. దీంతో రోడ్డుపై వెహికల్స్ రద్దీ ఎక్కువగా ఉన్నా రిస్క్ చేసి మరీ రోడ్డు దాటే పరిస్థితి ఏర్పడింది. ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్వహణ చాలా దారుణంగా ఉంది. అలాగే ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో ముక్కు మూసుకొని నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్ని పాదచారులు చెబుతున్నారు అన్ని అన్నారు. ఇకనైనా జీహెచ్ఎంసి అధికారులు, ప్రభుత్వం మేలుకొని ఈ యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా పనిచైయండి అన్ని లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్, నవీన్, రంజిత్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కె పి హెచ్ బి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలు వారి నివాసం నందు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై శాలువతో సత్కరించి, పూల బొకే అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌసుద్దీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం




చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 15 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి చౌడపూర్ మండల ముదిరాజ్ యువజన సంఘాల అధ్యక్షుడు చాపల కృష్ణయ్య తన పుట్టినరోజు సందర్భంగా పోచమ్మ తల్లి గుడి ఆలయ నిర్మాణా నికి లక్ష రూపాయలు విరాళంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లా డుతూ తన కుటుంబానికి తాను నిండు నూరేళ్లు జీవించాలే ఆ పోచమ్మ తల్లి ఆశీర్వాదం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు వెంకటయ్య, మొగు లయ్య శివకుమార్,నరసింహులు,రాజు,విజయ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**యెన్కెపల్లి మాజీ ఎంపీటీసీ దప్పు ఆనంద్**



మొయినాబాద్ :జూన్ 15 (ప్రజా జ్యోతి) పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని యెన్కెపల్లి మాజీ ఎంపీటీసీ దప్పు ఆనంద్ అన్నారు, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో యెన్కెపల్లి అయ్యప్ప సన్నిధానం ఆవరణంలో మరియు, జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణంలో బిజెపి నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ....మొక్కలు పెంచడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, వ్యవసాయ రైతులు పొలాలలో గుట్ల పైన విరివిరిగా పెంచాలని సూచించారు, వర్షాలు సమృద్ధిగా కురవాలంటే చెట్లను పెంచాలన్నారు, భూగర్భ జలాలు పెంపు దించడానికి, చెక్ డ్యాములను నిర్మించుకోవాలని అన్నారు, బోరు బావులలో నీటి శాతం పెరుగుతుందన్నారు, దీంతో పంటలు సమృద్ధిగా పండుతాయి అని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ యాదవ్, పెండ్యాల దానయ్య, రఘు,న్యాలటి లక్ష్మణ్,న్యాలటి వెంకటేష్, నేర్ధం ప్రశాంత్ గౌడ్, కుమ్మరి ముతల్, అమర్, మహేష్ బాబు ముదిరాజ్,

# ఎంఐఎంకు తొత్తుగా పోలీసులు
# వ్యవహరిస్తూ కేసులు పెట్టడం సరికాదు

**ఇరువర్గాలు గొడవపడితే ఒకే వర్గం పై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం**

**ఇప్పటికైనా పోలీసులు అక్రమ కేసులు ఆపివేయాలి**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**

**అక్రమ కేసులు నిలిపివేయాలని కోరుతూ రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా, ఆందోళన**

**పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**



రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి) ఎంఐఎం కు తొత్తుగా పోలీసులు వ్యవహరిస్తూ కేసులు పెట్టడం సరికాదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని, లక్ష్మీగూడా ప్రాంతంలో, బక్రీద్ పండుగ మరుసటి రోజైన ఆదివారం రాత్రి, కళేబరాలు తరలిస్తున్న డీసీఎంను అడ్డుకున్న ఘటనను పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ, గోరక్ష, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్, హిందూ మత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రాజేంద్రనగర్ జోన్ డిసిపి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తూ మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యువకులపై ఉన్న కేసులను రద్దు చేయలని, సమీక్షించాలని మరిన్ని అరెస్టులను నిలిపివేయాలని అభ్యర్థిస్తూ రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు.



ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

ఇటీవల జరిగిన కేసులలో ఇంకో ఐదు మందిని కూడా అబ్ స్టాండింగ్ లో పెట్టి అదర్స్ అని పెట్టారు,ప్రశాంతంగా శాంతియుతంగా డిసిపిని కలిసి ఇక్కడ వరకు ఆపండి చాలా ఇబ్బంది పడుతున్నారని యువకుల కుటుంబ సభ్యులందరూ భయభ్రాంతులకు గురవుతున్నారు. దయచేసి దీన్ని ఇప్పటివరకు ఆపండి అంటే సరే అంటున్నారు. కానీ ఇక్కడ పోలీసులు మాత్రం రాత్రికి చేసే కార్యక్రమాలన్నీ చేస్తున్నారన్నారు. కక్షపూరితంగా ఏదో ఎంఐఎం నాయకులు చెప్పారని లేకుంటే ప్రభుత్వంలో ఉన్న నాయకులు చెప్పారని, డకాడిటిస్ అని అటెంప్ట్ మర్డర్ కేస్ అని దాదాపు 8 సెక్షన్లు పెట్టాల్సిన కేస్ అయితే కాదు అత్తాపూర్లో అవతలి వర్గం వాళ్లు కూడా ఇన్వాల్వ్మెంట్ ఉంటే వాళ్ళని ఇప్పటివరకు అరెస్టు చేసింది లేదు రిమాండ్ కు తరలించింది లేదు అన్నారు. అత్తాపూర్ లో జరిగిన దాడిలో అవతల వర్గంలో దాడి చేసిన వారిని కూడా అరెస్టు రిమాండ్ కు తరలించాలన్నారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, తెలంగాణ ప్రాంత గోరక్ష ప్రముఖ రమేష్, విశాల్ ప్రసాద్, విశాల్ శంకర్, ముఖేష్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి,శ్రీధర్, కొమురయ్య,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, జనార్ధన్, న్యాయవాది కరుణ సాగర్, దీపక్ యాదవ్, రాహుల్, పవన్, శ్రీను, శ్రీరామ్, నియోజకవర్గం పరిధిలోని డివిజన్ అధ్యక్షులు,బిజెపి నాయకులు, కార్యకర్తలు, హిందూ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాలకు ఒక మంత్రి పదవిని కేటాయించాలి

**రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గిరిజనుల మేధావుల ఫోరం విజ్ఞప్తి**




హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) : బంజారాలకు డిప్యూటీ స్పీకర్ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి పదవీ కూడా ఇవ్వాలని తెలంగాణ గిరిజనుల మేధావుల ఫోరం విజ్ఞప్తి చేసింది. బంజారా గిరిజనులు ఎదుర్కొంటున్నా సమస్యలపై లకిడికపుల్ లోని ఓ హెూటల్ లో ఫోరం అధ్యక్షుడు డాక్టర్ ధనుంజయ్ నాయక్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి చరణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఫోరం అధ్యక్షుడు ధనుంజయ్ మాట్లాడుతూ ప్రత్యేక ఎస్టి కమిషన్ ఏర్పాటు చేసి తండా డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి పదవి ఇవ్వకపోవడంతో బంజారా సమాజంలో తీవ్రమైన నిరాశ అసంతృప్తి ఉందన్నారు. కాంగ్రెస్ ని అధికారంలో తీసుకొచ్చింది బంజారాలేనని సేవాలాల్ జయంతి రోజు స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. అన్ని పార్టీల బంజారా ప్రజా ప్రతినిధులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, టిఆర్ఎస్ ప్రకాష్ రాథోడ్, రిటైర్డ్ జెటిసి పాండురంగ నాయక్, డాక్టర్ వెంకటేష్ చౌహన్, డాక్టర్ రాజేష్ నాయక్, రిటైర్డ్ సిటిఓ భీమ్లా, ప్రొఫెసర్లు రెడ్యా నాయక్, బీమా నాయక్, రిటైర్డ్ ట్రైబల్ కమిషనర్ లక్ష్మణ్ నాయక్, టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవుపల్లి డివిషన్‌లో ఎక్కడ చూసినా దుర్గంధమే

**రోడ్లపైనే చెత్తాచెదారం, పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు**

**డివిజన్‌లో ప్రజల సమస్యలు పరిష్కరించకుంటే జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం- మైలార్దేవుపల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్**



**రాజేంద్రనగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** డివిజన్‌లో ప్రజల సమస్యలు పరిష్కరించకుంటే జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని మైలార్దేవుపల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ హెచ్చరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ వెంకటేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి శుభోదయం కార్యక్రమంలో క్రమంలో భాగంగా శ్రీరామ్ నగర్,వెంకటేశ్వరా కాలనీ,నేతాజీ నగర్ లో బస్తీలల్లో తిరిగి ప్రజలు నిత్యం ఎదురుకుంటున్న సమస్యలను ప్రత్యేక్షంగా పరిశీలించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలల్లో ఎక్కడ చుసిన మురుగు నీరు నదిని తలపించే విధంగా రోడ్లమీద ప్రవహిస్తూ ప్రజలకు రవాణా సౌకర్యానికి ఇబ్బంది గా మారిందని అన్నారు. అక్కడ ఉన్న డ్రైనేజీ నుండే కాకుండా నివాసాల మధ్య నుండి కూడా మురుగు ప్రవహిస్తూ చాలా దుర్గందమైన పరిస్థితి నెలకొన్నాయి.ప్రజల నివాసాల మధ్యలోనే చెత్త చేదారం ఉండటం అంటువ్యాధులు ప్రభవిల్లె పరిస్థితులు నెలకొన్నాయి, ప్రజలు నడుస్తున్న మార్గన్నే విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ దగ్గర గత మూడు మాసాల క్రితం కరెంటు షాట్ తో ఒక వ్యక్తి మరణించడం కూడ జరిగిందన్నారు. అయినా విద్యుత్ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు అన్నారు.ఇక్కడ ఉన్న ప్రజలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పుకోడానికి ఒక్క రోజు కూలి మానుకొని స్థానిక ప్రజా ప్రతినిధుల ఇండ్ల దగ్గరికి వెళ్లి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు ప్రజలు పడుతున్న సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ అధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా,రాము యాదవ్, రాజేష్ యాదవ్, ఎడ్ల కాడి సూర్యం, మైసి రెడ్డి, రాజు, జగదీష్, వెంకటరమణ, చిరంజీవి, భూదేవి, అరుణ రెడ్డి, సరిత , శ్రీకాంత్, అనిల్, మహేష్, అశోక్ కుమార్, సందీప్ గుప్తా, సునీల్, రాజు, క్రాంతి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.





## అమోర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి**

**అమోర్ హాస్పిటల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోపికృష్ణ**




**కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర అమోర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా అమోర్ హాస్పిటల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోపికృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్ననీ, తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని వారు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**ఆర్ కృష్ణయ్య**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 14(ప్రజా జ్యోతి):** బీసీ రిజర్వేషన్లు అమలు చేశాక స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు.

వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య తో సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీలపరంగా రిజర్వేషన్ ఇస్తామంటే బీసీలను మోసగించడమేనని అన్నారు. పార్టీలపరంగానే రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం ఎన్నో రోజులుగా జరుగుతున్న తంతు ఏమని అన్నారు. ఎన్నికలకు వెళితే బీసీ లోకమొప్పుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగి మల్లేష్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి రవి యాదవ్, బీసీ వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సాయిలు, వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం

**ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభించిన డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్**




**కుత్బుల్లాపూర్ జూన్ 15(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ లో 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు రిచ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ , మాజీ కార్పొరేటర్ రవి కిరణ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న రిచ్ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ నర్సింహా నాయక్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఉపేందర్, ట్రెజరర్ మోహన్, 191 ఎన్టీఆర్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, కాలనీ వసూలు మల్లారెడ్డి, బ్రహ్మాచారీ, పూర్ణ, ప్రదీప్, మహేందర్, ఆనంద్, జితేందర్ కార్పొరేషన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురు చూపులు..!



**కోహెడ, జూన్ 15 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇల్లు పథకంలో లబ్ధిదారులైనప్పటికీ... ఇప్పటికీ తలదాల్చుకునే ఇల్లు లేక అద్దె ఇంటిలో జీవనం సాగిస్తున్న ఓ పేద దళిత కుటుంబం కన్నీటి జీవితం ఇది. కోహెడ మండలం పరివేద గ్రామానికి చెందిన కాత కరుణాకర్ అనిత దంపతులు ముగ్గురు పిల్లలతో కలిసి ఎన్నో ఆశలతో ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు.ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన ఈ కుటుంబం గత 10 ఏళ్లుగా ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న కరుణాకర్ ఆధారంగా బతుకుతోంది. డిగ్రీ పూర్తి చేసినా ఉద్యోగం దొరకలేదు. భార్య అనిత ఇంట్లో ఉండి పిల్లలను చూసుకుంటూనే, కూలిపనులకు వెళ్లి కుటుంబాన్ని ఆదుకుంటోంది. ఇల్లు మంజూరు కోసం అధికారులు చెంతకు ఎన్నిసార్లు వెళ్లినా ఫలితం లేకపోయిందని కుటుంబం వాపోతోంది.ఇటీవల సిద్దిపేట ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌ను నేరుగా కలిసిన అనంతరం, కలెక్టర్ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటి వరకూ ఆ హామీ అమలు ఆవకపోవడంతో, మళ్లీ అనిశ్చితిలో చిక్కుకున్నారు.ఇల్లు కోసం పోరాడుతూ అలిసిపోయాం. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని మాకు న్యాయం చేయాలి. అని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## మల్కాపూర్ లో ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు..



తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 15 తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు. ఈ నెల 15 నుండి 18 వరకు గ్రామదేవతల జాతర కార్యక్రమం ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం బొడ్రాయికి జలాభిషేకం, మధ్యాహ్నం ముత్యాలమ్మ, రేణుక మాత, నల్ల పోచమ్మ, కనక దుర్గమ్మలకు బోనాల సమర్పించే కార్యక్రమం ఘనంగా జరిగిందని, సోమవారం గ్రామ నడిబొడ్డున ఊరడమ్మ పండగ, మంగళవారం మహంకాళి అమ్మ పండుగ, బుధవారం దుర్గమ్మ పండగ, గావు రంగాలతో జాతర ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ మహదేవీ నవీన్, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, పాల్గొన్నారు

## నేడు అంతారం రైతు వేదికలో సీఎం ప్రత్యక్ష ప్రసారం

**మూడో విడత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్న సీఎం**

**వివరాలు వెల్లడించిన వ్యవసాయ అధికారి కొమురయ్య**



తాండూర్ జూన్ 15 ప్రజా జ్యోతి:- నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పంటలకు పెట్టుబడి కోసం మూడో విడత రైతు భరోసా నిధుల ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం ఉంటుందని తాండూర్ వ్యవసాయ అధికారి కొమరయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నాడు సాయంత్రం 4 గంటలకు తాండూర్ మండలం అంతారం రైతు వేదిక భవనం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులనుదేశించి ప్రసంగించే ప్రతిక్ష ప్రసారం ఉంటుందని చెప్పారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల రైతులు హాజరుకావాలని కోరారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పంటల పెట్టుబడి సహాయం కోసం మూడవ ఫేజ్ కింద రైతు భరోసా పథకాన్ని ప్రారంభించనున్నారని చెప్పారు.

## రైతు నేస్తం ముఖాముఖిలో రైతులంతా పాల్గొనాలి

**మండల వ్యవసాయ అధికారి రవినాథ్**

యాచారం, జూన్ 15 (ప్రజాజ్యోతి): వానాకాలం సాగు సీజన్‌కు 'రైతు భరోసా' కింద ఇచ్చే పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం నేడు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేసే ప్రారంభోత్సవంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం , రాజేంద్రనగర్ నుంచి 'రైతునేస్తం' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఆదివారం తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు మండలంలోని రైతు వేదికల వద్ద కార్యక్రమం ఉంటుందన్నారు. రైతు వేదికల వద్ద మధ్యాహ్నం 1:30 కు ముఖాముఖిలో రైతులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. యాచారం, మేడిపల్లి, చౌదర్పల్లి, మాల్ రైతు వేదికల వద్ద ఆయా క్లస్టర్లలోని గ్రామాల రైతులు పాల్గొని ముఖాముఖిని వీక్షించాలని కోరారు.

# బీజేపీ ప్రభుత్వం నుండి యెన్కెపల్లి గ్రామస్థులకు పూర్తి మద్దతు

**కాంగ్రెస్ ప్రభుత్వానికి పగ్గాలు ఇస్తే**

**గుడి మింగినోడు పోతే**

**గుడి లింగాన్ని మింగినోడువచ్చాడు ఏద్దేవ చేసారు మాజీ ఎమ్మెల్యే రత్నం**

**రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల చిన్నచూపు**

**పట్టాలు ఇస్తాం అని ఉన్న భూములు గుంజుకుంటున్నారు**







మొయినాబాద్: జూన్ 15 (ప్రజా జ్యోతి ) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డ్ లోని దళిత, బీసీ ,కులాలకు చెందిన 60 కుటుంబాలకి 180 సర్వే నెంబర్ 99 .14 ఎకరాల భూమిపైన ప్రభుత్వ కన్ను పడిందా?? మీకు గోశాల కొరకు దళితుల భూమి పైనే కన్ను ఎందుకని మాజీ శాసనసభ్యులు బీజేపీ నాయకులు కే. ఎస్ రత్నం ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని భూమి దళితులు సాగు చేసుకుంటున్న భూమి ఏ మీకు కావాలా అని కన్నెరా చేసారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లోనే దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, వారి భూములను గుంజుకున్నారని ఈ సారి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పగ్గాలు ఇస్తే వీరు కూడా అదే పంతలో గుడి మింగినోడు పోతే, గుడి లింగాన్ని మింగినోడు వచ్చాడు ,అని ఏద్దేవ చేసారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని లగచర్ల బాధితులే మాకు ఆదర్శం, అని వారి పోరాట స్ఫూర్తిని యెన్కెపల్లి గ్రామస్తులు కూడా భూమికోసం ఐక్యమత్యంగా పోరాటం చేయాలని, బీజేపీ నాయకులు మీకు ఎప్పుడు తోడుగా ఉంటారని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా అందరం తెగించి కొట్లాడుదాం మన భూమిని కాపాడుకుందాం అని అభయామిచ్చారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారి ఆలోచనను వెనక్కి తీసుకోవాలని, దళితులకు అన్యాయం చేయొద్దని లేని పక్షాన గ్రామస్థులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తాం అని రత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు కాంజర్ల ప్రకాష్, మండల అధ్యక్షులు షాపురం శ్రీకాంత్, జగపతి యాదవ్ , మంచిరేవుల శ్రీ రాములు ముదిరాజ్ , అప్పాజీ గూడ మాజీ సర్పంచ్ గోరకంటి రాజు, బిజెపి గ్రామ అధ్యక్షుడు ముదిగొండ ప్రభాకర్ యాదవ్, యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుమ్మరి రాము, పెండ్యాల దానయ్య,న్యాలటి విగ్నేష్, ఎల్గని రమేష్ గౌడ్, రవి ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దప్పు కరంచంద్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు,

## సిజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ శ్రీనివాస్ ..**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి జూన్ 15 పెద్ద శంకరంపేట మండల ప్రజలు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్న సమయంలో ప్రజలు భయాందోళన కు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాచి చల్లార్చిన నిరు తాగాలని చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మాస్కులు ధరించడం తప్పనిసరి అని తెలిపారు.

పిల్లలతోపాటు పెద్దవారికి సీజనల్ వ్యాధులు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయి జ్వరం విరోచనాలు లాంటి లక్షణాలు కనిపిస్తాయి.. అయితే ఈ ఫ్లూ తో పాటు వైరస్ హెపటైటిస్ వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని హెపటైటిస్ వచ్చిన సమయంలో పిల్లల్లో కొన్ని లక్షణాలు కనిపిస్తాయని అన్నారు.. వాటిని బట్టి గుర్తించి వెంటనే అప్రమత్తం అయి వైద్యులను సంప్రదించాలని తెలిపారు.. వర్షాకాలంలో ఎక్కువగా ఫ్లూ సోకుతుంది జలుబు జ్వరం దగ్గు ఇలాంటి సమస్యలు ఎన్నో వస్తాయి. కొన్నిసార్లు ఇవే ప్రాణాంతకంగా మారుతాయి. ఎండల నుంచి కాస్త రిలీఫ్ వచ్చిందనుకున్న పిల్లలకు ఫ్లూ సోకి చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది ముఖ్యంగా వైరల్ హెపటైటిస్ గ్యాస్ట్రో ఎంటరైటిస్ ఎక్కువగా సోకుతున్నాయి.. నీళ్లు ఆహారం ద్వారా ఇవి చాలా వేగంగా వ్యాప్తి చెందుతాయి కలుషితమైన నీళ్లు తీసుకున్నప్పుడు ఇలాంటి ఇబ్బందులు గురికావాల్సి వస్తుంది.. ప్రజలు తీసుకునే ఆహారంలో శుభ్రత పాటించడంతోపాటు పరసారాలను శుభ్రంగా ఉంచుకోవడానికి ప్రాధాన్యతనివ్వాలి అని తెలిపారు.

## జోరందుకున్న ప్రగతినగర్ వన్ సంక్షేమ సంఘం ఎన్నికల ప్రచారం

**ప్రగతి నగర్ 1 అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా**

**గడియారం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి.... అధ్యక్ష అభ్యర్థి మండల సువర్ణ**



కూకట్ పల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి) : ప్రగతి నగర్ 1 అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో గడియారం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి మండల సువర్ణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి విజన్ పరిధిలోని ప్రగతి నగర్ 1 సొసైటీ సంక్షేమ సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో మండల సువర్ణ ముందంజలో దూసుకు పోతుంది. శనివారం సంక్షేమ సంఘం ఎన్నికలలో భాగంగా గడపగడపకు తిరుగుతూ గడియారం గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మండల సువర్ణ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రదేశాలలో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి ప్రజాక్షేత్రంలో ప్రధానంగా ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని, ఈ తరుణంలో స్ధానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజల అభిప్రాయాల మేరకు త్రాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్య వంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతుగా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆమే ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా అధికంగా నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చించి అట్టి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రగతి నగర్ 1 కాలనీ అభివృద్ధి పథంలో నడవాలి అంటే గడియారం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, శకుంతల, ఇంటి యజమానులు తదితరులు పాల్గొన్నారు.